# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లి॥
## జిల్లా కార్యాలయము, ఏలూరు.
## టెండరు ప్రకటన.

**నెం.పి.డి.యస్.** *28(2)/2019-2020*/**స్టేజ్ – II** ది. .04.2019

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, ఏలూరు. పశ్చిమ గోదావరి జిల్లాలో బియ్యం, పంచదార, గోధుమ, కందిపప్పు, పామోలిన్ ఆయిల్ మరియు ఇతరములైన నిత్యావసర వస్తువులను ఈ క్రింది తెలుపబడిన వివిధ మండల స్థాయి గోదాములు లేదా జిల్లాలోని ఎఫ్.సి.ఐ/సి.డబ్ల్యు.సి/యస్.డబ్ల్యు.సి/ప్రైవేటు గోదాముల నుండి ఆయా మండల స్థాయి గోదాములకు అనుసంధానింపబడిన మండలాలలోని చౌకధరల దుకాణాలకు స్టేజ్ – 2 క్రింద రవాణా చేయుటకు మరియు నిత్యవసర వస్తువులు చౌకధరల దుకాణముల వద్ద దిగుమతి చేసి, దిగుమతి ఛార్జీలు హమాలీలకు చెల్లించుటతో కలిపి ఆసక్తిగల వారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. జిల్లాలోని మండల స్థాయి గోదాములు (1) ఏలూరు, (2) పాతూరు, (3) ధర్మాజిగూడెం, (4) తాడేపల్లిగూడెం,(5) నిడదవోలు, (6) గోపాలపురం, (7) జంగారెడ్డిగూడెం, (8) తణుకు, (9) పెనుమంట్ర, (10) నరసాపురం, (11) పాలకొల్లు, (12) ఉండి – 1, (13) ఉండి – 2. టెండరు వేయుటకు మండలస్థాయి గోదాములు ఎఫ్.సి.ఐ/సి.డబ్ల్యు.సి/యస్.డబ్ల్యు.సి/ప్రైవేటు గోదాముల నుండి చౌకధరల దుకాణములకు దూరముతో సంబంధము లేకుండా క్వింటాల్ ఒక్కొంటికి ఫ్లాట్ రేటు వేయవలెను. జిల్లాలోని మండలస్థాయి గోదాములకు విడివిడిగా టెండరు వేయవలెను. మండలస్థాయి గోదాములు వాటికి అనుసంధానించబడిన మండలములు మరియు కేటాయించబడిన సరుకు వివరములు టెండరు షెడ్యూలుతో పాటు పొందవచ్చును.

1. కాంట్రాక్ట్ పిరియడ్ : ది. 01-04-2019 నుండి 31-03-2020
2. టెండరు ఫారములు అమ్ముటకు ఆఖరు తేది : ది.02.05.2019 సాయంత్రం గం. 01-00ల వరకు 02-05-19
3. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది : ది.02.05.2019 మధ్యాహ్నం గం. 03-00ల వరకు 02-05-19
4. టెండరు తెరిచే తేది సమయము మరియు ప్రదేశము: ది.02.05.2019 సాయంత్రం గం. 04-00ల వరకు 02-05-19
   జాయింటు కలెక్టర్ వారి ఛాంబర్స్, కలెక్టరేట్ ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా.
5. రూ.3000/-లు (అక్షరాల మూడువేల రూపాయిలు) డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణా ఏ జాతీయ బ్యాంకు/ షెడ్యూల్ బ్యాంకు లోనైనా **District Manager, A.P.S.C.S.C.L** పేరిట ఏలూరులో చెల్లుబాటు అగునట్లుగా పనిదినాలలో ఆఫీసు వేళలయందు చెల్లించి షెడ్యూల్ తో పాటు టెండరు ఫారములు పొందవచ్చును. వ్యాపార ధరావతు సొమ్ము 800 మెట్రిక్ టన్నులు ఆఫ్ టేక్ గల మండల స్థాయి గోదాముకు రూ. 1,00,000/- (EMD) టెండరు ఫారం తో జతపరచవలెను.

   1. ప్రభుత్వం వారు టెండరు కాలములో ఏ పథకము ప్రవేశపెట్టినా వాటి తాలూకు సరుకులు రవాణా చేయవలసి ఉంటుంది.
   2. అలాట్మెంట్ ధాఖల ఒక క్వింటాల్ సరుకు అయినప్పటికి కూడా స్టేజ్ –II క్రింద రవాణా చేయవలసిన భాధ్యత స్టేజ్ –II కాంట్రాక్టరుదే.
   3. **అర్హత పొందిన టెండరుదారుడు అవసరమైనపుడు, పరిస్థితులను బట్టి అదనపు వాహనములను సమకూర్చి, మండల స్థాయి గోదాము ఇన్చార్జీ వారికి అదే విధముగా జిల్లా పరిపాలనకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా స్టేజ్ –II రవాణా సకాలములో పూర్తి చేయవలసిన బాధ్యత స్టేజ్ –II రవాణా కాంట్రాక్టరుదే.**
   4. హెడ్ ఆఫీస్ వారు నియమించిన M/S. ట్రాన్స్ గ్లోబల్ జియోమాటిక్స్, హైదరాబాద్ వారిచే జి.పి.యస్ డివైజ్ స్టేజ్ –II వాహనములు అన్నింటికీ అమర్చడం జరుగుతుంది. వాహనము ఒక్కొంటికి నెలకు వారు ప్రతిపాదించిన అద్దె మొత్తము స్టేజ్ –II ట్రాన్స్ పోర్ట్ బిల్లులలో రికవరీ చేయబడుతుంది.
   5. ఈ వాహనములు అన్ని స్టేజ్ –II రవాణా పూర్తి కాకుండా మరియు అనుమతి లేకుండా బయట సరుకుల రవాణాకు వెళ్ళరాదు.
   6. వాహనములకు జిపిఎస్ డివైజ్ లేకుండా స్టేజ్ –II రవాణాకు అనుమతించబడదు.

ఏ కారణము చూపకుండా టెండర్లలో మార్పు చేయుటకు, వాయిదా వేయుటకు గాని పూర్తిగా రద్దు పర్చుట గాని జిల్లా జాయింట్ కలెక్టర్, ఏలూరు వారికి పూర్తి అధికారములు కలవు.

Sd/-XXXXXXXX
**జాయింట్ కలెక్టర్,**
**మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ,**

16/4/19

Scanned by CamScanner